క్లుప్తంగా

తీరంలో షూటింగ్ సందడి



లొకేషన్‌లో నటుడు షణ్ముఖ్

కొమ్మాది: జాలరి పేట, భీమిలి బీచ్ రోడ్డు తీర ప్రాంతాల్లో శనివారం షూటింగ్ సందడి నెలకొంది. ఏబీ సినిమాస్ బ్యానర్‌పై శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న ఓ సినిమాకు సంబంధించిన కొని సన్నివేశాలను ఈ ప్రాంతాల్లో చిత్రీకరించారు. సినిమాలో హీరోగా షణ్ముఖ్ జశ్వంత్ నటిస్తున్నారు. భార్గవ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారని, సీనియర్ నటులు బ్రహ్మాజీ, శివాజీ తదితరులు నటిస్తున్నారని దర్శకుడు శంకర్ తెలిపారు.

కనీస వేతనాల అమలుకు కృషి



భవాని

భీమునిపట్నం: ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ (ఏఐటీయూసీ) వర్కింగ్ కమిటీ సభ్యురాలిగా భీమిలి చెందిన ఆకుల భవానీ ఎంపికయ్యారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

గురుకులంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మధురవాడ: కొమ్మాది రిక్షా కాలనీలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల సీవోఈలో క్రిస్మస్ వేడుకలను శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచారు. కార్యక్రమానికి గురుకుల డీసీవో ఎస్.రూపావతి ముఖ్యఅతిథిగా హాజరై, క్రిస్మస్ గొప్పదనాన్ని, శాంతి, సహనం గురించి వివరించారు. విక్టర్ పాల్ దైవ సందేశం అందించారు. ప్రిన్సిపాల్ డి.శాంత కుమారి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


డ్రైవింగ్ టెస్టింగ్ సెంటర్‌ను సందర్శించిన మంత్రి



మంత్రి రాంప్రసాద్‌కు స్వాగతం పలుకుతున్న అధికారులు

తగరపువలస: రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ శనివారం ఆనందపురం మండలం గంభీరంలోని డ్రైవింగ్ లైసెన్స్ అండ్ ఫిట్‌నెస్ సెంటర్‌ను సందర్శించారు. ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా వచ్చిన మంత్రికి రవాణాశాఖ అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ప్రశ్నలకు సమాధానం ఇస్తూ అధికారులు అందుబాటులో ఉన్న సేవల గురించి తెలియజేశారు. మంత్రి వెంట డీటీసీ ఆదినారాయణ, ఆర్టీవో రాంకుమార్, జిల్లా రవాణాశాఖ అధికారులు ఉన్నారు.

జోరు వాన... ఈదురు గాలులు



తీరానికి పరిమితమైన స్పీడ్ బోట్లు

కొమ్మాది: బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో శనివారం కూడా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా వాన కురవడంతో పాటు ఈదురు గాలులు వీచాయి. వాన, తీవ్రమైన చలితో ప్రజలు ఇబ్బంది పడ్డారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన సాగర్‌నగర్ బీచ్, రుషికొండ బీచ్, రామానాయుడు ఫిల్మ్ స్టూడియో, తొట్లకొండ వంటి ప్రదేశాలు పర్యాటకులు లేక వెలవెలబోయాయి. రుషికొండ బీచ్‌లో ఏపీ టూరిజం స్పీడ్ బోట్లు తీరానికి పరిమితమయ్యాయి.

శతాయుష్మాన్ భవ

మాజీ సీఎం జగన్‌కు జనం దీవెనలు • పండగలా జననేత జన్మదినోత్సవం • వాడవాడలా సేవా కార్యక్రమాలు

సంక్షేమ ప్రదాత, పేదల పాలిట పెన్నిధి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి. ఆయన జన్మదినోత్సవాన్ని భీమిలి నియోజకవర్గంలో వాడవాడలా పండగలా జరుపుకొన్నారు. రక్తదాన శిబిరాలతో పాటు దుప్పట్లు, వస్త్రాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఆత్మీయ నేత నూరేళ్లు చల్లగా వర్థిల్లాలని ఆకాంక్షిస్తూ కేక్ కట్ చేసి, అందరికీ పంచారు.



పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న 5,6,7,8 వార్డుల అధ్యక్షులు, నాయకులు



మహరాజుపేటలో రక్తదానం చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల నాయకులు



దీపాల్ భవన్‌లో బాలికలతో వేడుకలు జరుపుకొంటున్న, దబ్బీరు ప్రశాంతి, హరికిరణ్‌రెడ్డి



వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు



సాగర్ నగర్ వద్ద వేడుకలు నిర్వహిస్తున్న గుడ్ల పోలిరెడ్డి, నాయకులు



అంబేడ్కర్ కూడలిలో కేక్ కట్ చేస్తున్న ఒకటోవార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు

తగరపువలస: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు భీమిలి అర్బన్, రూరల్ గ్రామాలలో శనివారం ఘనంగా జరిగాయి. వైఎస్సార్‌సీపీ భీమిలి మండల పార్టీ ఆధ్వర్యంలో మహరాజుపేటలో జరిగిన రక్త దాన శిబిరంలో 60 మంది నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు గాడు శ్రీను ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దాట్ల పెదబాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు చెల్లూరి నగేష్, పొట్నూరు చంద్రశేఖర్, తుపాకుల అప్పలరాజు, మేరుగు ఎల్లాజీ, పల్లా సన్యాసిరావు, వెంపాడ సూరిబాబు, కొయ్య రమేష్, మద్దిల శివ తదితరులు పాల్గొన్నారు.

- ఒకటోవార్డు అంబేడ్కర్ కూడలిలో వార్డు అధ్యక్షుడు జగుపల్లి ప్రసాద్, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కుంచా శివరామకృష్ణ, చింతగుంట శివ, సృజన, దుంప సాయిరెడ్డి, పందిరి విజయ్, తమ్మిన కూర్మారావు, వెంపాడ రమణ, గంట్రేటి ఈశ్వరరావు, కుమిలి సూర్యనారాయణ, భాగం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.
- రెండోవార్డు జీరుపేట కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో చిల్ల బాబయ్యరెడ్డి, శిల్లా వంశీ, చిల్ల సూర్యనారాయణరెడ్డి, పీతల వెంకట అప్పారావు, శీరపు నరసింహారెడ్డి, చిల్ల ప్రమీల పాల్గొన్నారు.
- భీమిలి మండలం చిననాగమయ్యపాలెంలో సర్పంచ్ బొడ్డు సత్తమ్మ ఆధ్వర్యంలో 40 అడుగుల వైఎస్ జగన్ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.
- వైఎస్సార్‌సీపీ భీమిలి మహిళా అధ్యక్షురాలు, రాష్ట్ర శిష్టకరణాల సంఘం మహిళ అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి, బింగి హరికిరణ్‌రెడ్డి తదితరులు ఎండాడ దీపాల్ భవన్‌లో విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశారు. దుప్పట్లు పంపిణీ చేశారు.
- ఆనందపురంలోని ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులతో రాష్ట్ర నాయకులు ఇల్లపు వెంకట్ జగన్ ఆధ్వర్యంలో శుభశ్రీ కల్యాణమండపంలో కేక్ కట్ చేశారు.
- తాళ్లవలస లిటిల్ భరోసా అనాథాశ్రమంలో ఆనందపురం మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు రౌతు శ్రీను, భీమిలి ఏఎంసీ డైరెక్టర్ రౌతు శ్రీను మధ్యాహ్న భోజనంతో పాటు నిత్యావసర సరకులు అందించారు.
- భీమిలి మండలం లక్ష్మీపురం పంచాయతీలో నిర్వహించిన వేడుకల్లో వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు కేక్ కట్ చేశారు. యువకులు బాణసంచా వెలిగించారు.
- వైఎస్సార్‌సీపీ నాయకులు లిటిల్ భరోసా అనాథాశ్రమంలో పిల్లల మధ్య కేక్ కట్ చేశారు. వైఎస్సార్‌సీపీ పార్టీ గ్రామ అధ్యక్షుడు అక్కరమాని అప్పలనాయుడు, బోని సన్నిబాబు, యూత్ లీడర్ చిన్నరాజు, అక్కరమాని రాంబాబు, పాసి అప్పలనరసయ్య, బోని ప్రసాద్ పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

ఆనందపురం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. వంద మంది పేదలకు దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యం, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, వైస్ ఎంపీపీ పాండ్రంగి శ్రీను, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, ముఖ్య నాయకులు బంటుపల్లి మణిశంకరనాయుడు, బోని అప్పలనాయుడు, కోరాడ అప్పలస్వామినాయుడు, గంట్రెడ్డి శ్రీనివాసరావు, చందక సూరిబాబు, మరుపల్లి చిన్నయపాత్రుడు, ఉప్పాడ సూర్రెడ్డి, లెంక రాంబాబు, షిణగం అప్పలనాయుడు, పాండ్రంగి అప్పారావు, షిణగం దామోదరరావు, బొట్ట రామకృష్ణ పాల్గొన్నారు.

పార్టీ జిల్లా కార్యాలయంలో..

కొమ్మాది: ఎండాడలోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో 5,6,7,8 వార్డుల నాయకులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా వార్డుల అధ్యక్షులు పోతిన శ్రీనివాస్, గుడ్ల పోలిరెడ్డి, పోతిన హనుమంతురావు, బొట్టా అప్పలరాజు, పార్టీ సీనియర్ నాయకులు చెన్నాదాస్, గాదె రోశిరెడ్డి, జేఎస్ రెడ్డి, పిల్లా సూరిబాబు, కృష్ణమూర్తి పాత్రుడు, రమణమూర్తి, కుడితి రామారావు, సూరిబాబు, దువ్వివాసు, రజిని, బొబ్బిలి చిన్న, చిల్లా శ్రీనివాస రెడ్డి, బాబ్జి, బోర శ్రీను, బోయి సూరిరెడ్డి, పిల్లా రమణ, రమణ, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

150 మంది వృద్ధులకు చీరలు, దుప్పట్లు

4వ వార్డు చేపలుప్పాడలోని వైఎస్సార్‌సీపీ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు 150 మంది వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. వార్డు అధ్యక్షుడు పాల రమణారెడ్డి, ఎరుసు అప్పలకొండరెడ్డి, బోర రామకృష్ణ, అప్పలరాజు, రాములప్పడు, అప్పన్న, వేముల ఈశ్వర్‌రెడ్డి, విష్ణు, సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

- జీవీఎంసీ 8వ వార్డు సాగర్‌నగర్ కూడలి వద్ద గల వైఎస్సార్ విగ్రహం వద్ద జోరువానలోనూ పార్టీ వార్డు అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పార్టీ నాయకులు అల్లాడ ఉమామహేశ్వరరావు, సారిపల్లి అప్పలస్వామి, శ్రీనివాస రెడ్డి, దువ్వివాసు, పవన్ పాల్గొన్నారు.

మహిళలకు దుప్పట్ల వితరణ

భీమునిపట్నం: భీమిలిలో మూడో వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు అల్లిపిల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ముందుగా పెద్దబజారు బస్టాండ్ సమీపంలోని దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం పెద్దబజారు గంటస్తంభం వద్ద కేక్‌కట్ చేశారు. మార్కెట్‌లో కూరగాయలు, చేపల వ్యాపారం చేసుకుంటున్న పేద మహిళలు వంద మందికి దుప్పట్లు అందించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పళ్లు, రొట్టెలు అందించారు. నాయకులు పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, కదిరి ఎల్లాజీ, మైలపల్లి లక్ష్మణరావు, కోండ్రు రామసూరప్పడు, సూర్యప్రకాశరావు, చెల్లూరి గౌరినాయుడు, రాంభుక్త ప్రభాకర్‌నాయుడు, బోని సంజీవరావు, వి.జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

- వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాంభుక్త ప్రభాకర్‌నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు బింగి హరికిరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో చిన్నబజారు వద్ద కేక్ కట్ చేశారు. 50మంది మహిళలకు రగ్గులు అందించారు. నాయకులు కొంకి వెంకటేష్, కొయ్య రామకృష్ణ, ఎస్.రమేష్, కాళ్ల సురేష్, చందక రాజశేఖర్, మొకర గౌరిశంకర్, కె.సురేష్, కె.లోకేష్, షేక్ రహ్మతుల్లా పాల్గొన్నారు.

54 మంది రక్తదానం

పద్మనాభం: పద్మనాభం జంక్షన్‌లోని మండల వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మాజీ సీఎం జగన్ మోహన రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎంపీపీ కంటుబోతు రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 54 మంది రక్తదానం చేశారు. అనంతరం ఎంపీపీ కంటుబోతు రాంబాబు, పార్టీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు కేక్ కట్ చేశారు. ముందుగా వీరు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, వైస్ ఎంపీపీ ఈర్ల రాజేశ్వరి, వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, నాయకులు అముజూరి అప్పారావు, తాలాడ పద్మనాభం, సుంకర బంగారప్పడు, చందక శ్రీను, సిరుగుడి ఆదిబాబు, తోనంగి అప్పలనాయుడు, బోని సన్యాసినాయుడు, ఈర్ల ఈశ్వరరావు పాల్గొన్నారు.

అభిమాన నేతకు క్షీరాభిషేకం

మధురవాడ: జీవీఎంసీ 5వ వార్డు పరిధి మారికవలసలో యువజన విభాగం అధ్యక్షుడు ముచ్చు రామారావు, సీనియర్ నాయకుడు జేఎస్ రెడ్డి ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

- బోరవానిపాలెంలో బోర శ్రీనివాసరెడ్డి, బోయి సూర్రెడ్డి, బోర వెంకటేష్, చంద్రరావు, జగదీశ్ తదితరులు, పరదేశిపాలెంలో అప్పలరెడ్డి, చిన్నారావు, మురారి, సురేష్, పవన్, నగరంపాలెంలో వాండ్రాసి చిన్న, వాండ్రాసి శివ, నాగోతి సాయి, నాని తదితరుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతిన హనుమంతురావు, నాయకులు శివారెడ్డి, మహిళా అధ్యక్షురాలు చేకూరి రజని తదితరులు కేక్ కట్ చేసి, అందరికీ పంచారు.

7వ వార్డులో..

మధురవాడ: జీవీఎంసీ 7వ వార్డు మధురవాడలో ఏపీ నగరాలు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ముందుగా వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యుడు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, జిల్లా నాయకులు పిళ్లా సూరిబాబు, నాగోతి తాతారావు, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగ్గపిల్లి నరేష్, మహిళా అధ్యక్షురాలు చేకూరి రజని, తమ్మినేని వరలక్ష్మి, శ్రీదేవి, పిళ్లా రమణ తదితరులు పాల్గొన్నారు.



జీరుపేట వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న రెండోవార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు



మధురవాడలో కేక్ కట్ చేస్తున్న పోతిన శ్రీనివాసరావు తదితరులు



తాళ్లవలస లిటిల్ భరోసా అనాథ బాలల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



ఆనందపురంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పెద్దబజారు మార్కెట్ వద్ద కేక్ కట్ చేసి, పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న నాయకులు



చిన్నబజారు వద్ద యువజన విభాగం ఆధ్వర్యంలో పేదలకు రగ్గులు అందిస్తున్న నాయకులు



బోరవానిపాలెంలో జగన్‌మోహన్ రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న 5వ వార్డు నాయకులు

నీట మునిగిన పంట పరిశీలన



వరిపనలను పరిశీలిస్తున్న ఏడీ విజయ ప్రసాద్

తగరపువలస: ఈ నెల 17వ తేదీ నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో వివిధ పంటలు నీట మునిగాయి. ఈ నేపథ్యంలో ఆనందపురం మండలం సిర్లపాలెం, పద్మనాభం మండలం, విలాస్కాన్‌పాలెం గ్రామాల్లో నీట మునిగిన వరి, మొక్కజొన్న పంటలను భీమిలి వ్యవసాయ సహాయ సంచాలకుడు బి. విజయ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు సూచనలు చేశారు. వరిలో మొలకలు రాకుండా 5శాతం ఉప్పునీటి ద్రావణం పిచికారీ చేయాలన్నారు. మొక్కజొన్న పొలాల్లో నిలిచి ఉన్న నీటిని కాలువలు చేసి బయటకు పోయేలా చూడాలని సూచించారు. 96 ఎకరాల విస్తీర్ణంలో గల వరిపంట పొలాల్లో కోసి కుప్పలు పెట్టకుండా ఉన్నాయని, అదే విధంగా కోయవలసిన పంట సుమారుగా 585.75 ఎకరాలు విస్తీర్ణంలో ఉందని తెలిపారు. ఇప్పటికే 8,847.4 ఎకరాల్లో రైతులు వరి పంటను కోసి కుప్పలుగా పెట్టి జాగ్రత్తపరిచారన్నారు. రైతులు సుమారుగా 2079.4 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించారని చెప్పారు. సుమారు 83.5 ఎకరాల్లో వరి పంట నేల వాలి, తడిచిపోయిందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు సంధ్యారత్న ప్రభ, ఎం.వెంకట సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

పరవళ్లు తొక్కుతున్న 'గోస్తని'

- పాండ్రంగి కాజ్‌వేపై రాకపోకలు ప్రమాదకరం
- హెచ్చరిక బోర్డు ఏర్పాటు



పాండ్రంగి కాజ్‌వే వద్ద ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

పద్మనాభం: మూడు రోజుల నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గోస్తని నదిలో నీరు పరవళ్లు తొక్కుతోంది. సాధారణ రోజుల్లో నీరు లేక పిల్ల కాలువలా దర్శనమిచ్చే గోస్తని నది, వర్షాల కారణంగా ఎగువ నుంచి నీరు వచ్చి చేరడంతో పొంగి ప్రవహిస్తోంది. పాండ్రంగి సమీపాన గోస్తని నదిలో కాజ్‌వేపై నుంచి నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది.

శిథిలావస్థలో కాజ్‌వే

కాజ్‌వే శిథిలావస్థకు చేరుకోవడంతో పై భాగం పెచ్చులూడి గోతులు పడింది. నీరు ప్రవహించడం వల్ల నాచు పడుతోంది. కాజ్‌వేపై నుంచి నీరు ప్రవహించడం వల్ల గోతుల్లో పడి ప్రమాదాలు జరిగే అవకాశముంది. వీటిని దృష్టిలో ఉంచుకుని పద్మనాభం తహసీల్దార్ కాజ్‌వేపై రాకపోకలు సాగించడం ప్రమాదమని తెలియజేస్తూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ప్రయాణికులు గమనించాలని సూచించారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన



మాట్లాడుతున్న తగరపువలస డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీవాణి

తగరపువలస: వినియోగదారులు తమకున్న హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని తగరపువలస డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీవాణి అన్నారు. తగరపువలస డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన వినియోగదారుల హక్కుల దినోత్సవంలో ఆమె మాట్లాడారు. హక్కులతో పాటు వినియోగదారులు బాధ్యతలు కూడా గుర్తెరగాలన్నారు. వినియోగదారులకు నష్టం జరిగితే కన్జూమర్ కోర్టును ఆశ్రయించి, నష్ట పరిహారం పొందవచ్చని తెలిపారు. కామర్స్ అధ్యాపకురాలు ఎ.విజయలక్ష్మి మాట్లాడుతూ వినియోగదారులు ఫిర్యాదులు చేసేందుకు 180011400 నంబర్‌కు సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, టోల్ ఫ్రీ నంబర్ల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

గురుకులాల రాష్ట్ర కార్యదర్శి ఆకస్మిక పర్యటన

- కొమ్మాది సీవోఈ సందర్శన
- ఇంటర్ విద్యార్థులతో మాటామంతి



కొమ్మాది సీవోఈలో భోజనం పరిశీలిస్తున్న గురుకుల రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న వెంకటేష్

మధురవాడ: మధురవాడ కొమ్మాది రిక్షా కాలనీలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకులాల రాష్ట్ర కార్యదర్శి వి. ప్రసన్న వెంకటేష్ శనివారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గురుకులం అంతా కలియతిరిగారు. క్లాస్ రూంలు, ఐఎఫ్‌పీ ప్యానల్స్, సీసీ కెమెరాల పనితీరు, సైన్స్ ల్యాబ్, డైనింగ్ హాల్, స్టోర్ రూం, మెస్, కిచెన్, పడిపోయిన ప్రహరీ వాల్ వంటివి పరిశీలించారు.

ఐఐటీ, నీట్ శిక్షణకు విద్యార్థుల వినతి

ఇంటర్ విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై వారి భవిష్యత్తు ప్రణాళికలు, గురుకులంలో అదనపు వసతులు ఏమి కావాలో అడిగి తెలుసుకున్నారు. వారి లక్ష్యాలు వివరిస్తూ ఐఐటీ, నీట్ శిక్షణ కేంద్రాన్ని సీవోఈలోనే ఏర్పాటు చేయాలని కోరారు. అది తమకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఆయన కచ్చితంగా శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని వారికి తెలిపారు. దీనిపై ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీసీవో ఎస్.రూపావతి, ప్రిన్సిపాల్ శాంతికుమారి పాల్గొన్నారు.

ఫుట్‌పాత్ మరమ్మతులకు తక్షణ చర్యలు

ఏఈ శ్రీనివాస్

సాక్షి ఎఫెక్ట్..



సాక్షి పత్రికలో ప్రచురితమైన కథనం

మధురవాడ: జీవీఎంసీ మధురవాడ జోన్–2 కేంద్రంలో ఫుట్‌పాత్‌పై పగిలిన పలకలు తొలగించి, కొత్తవి ఏర్పాటు చేసేందుకు తక్షణ చర్యలు చేపడతామని ఏఈ శ్రీనివాస్ తెలిపారు. మధురవాడలో జీవీఎంసీ 5, 6, 7, 8 వార్డుల్లో విస్తరించి ఉన్న జాతీయ రహదారి సర్వీసు రోడ్డును ఆనుకుని ఫుట్‌పాత్‌పై చాలా చోట్ల పలకలు పగిలిపోవడంతో రాకపోకలకు పాదచారులు పడుతున్న ఇబ్బందులపై శుక్రవారం సాక్షి దినపత్రికలో 'ఫుట్ పాట్లు' శీర్షికన ప్రచురితమైన కథనానికి జీవీఎంసీ ఉన్నతాధికారులు స్పందించారు. ఫుట్ పాత్‌లపై శిథిలమైన పలకలు తొలగింపు మరియు నూతన పలకల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్టు ఏఈ శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రక్రియ ప్రస్తుతం అగ్రిమెంట్ దశలో ఉందని, అది పూర్తయిన వెంటనే పనులు చేపడతామని ప్రకటనలో తెలియజేశారు.

కిడ్నీ రోగికి వైఎస్సార్‌సీపీ అభిమానుల సాయం



తునివలసలో పరదేశమ్మకు రూ.20వేలు ఆర్థిక సాయం అందిస్తున్న వైఎస్సార్‌సీపీ అభిమానులు

పద్మనాభం: మండలంలోని తునివలసలో కిడ్నీ వ్యాధిగ్రస్తురాలు పొట్నూరు పరదేశమ్మకు గ్రామంలోని వైఎస్సార్ సీపీ అభిమానులు రూ.20వేల ఆర్థిక సాయం అందించారు. మాజీ సీఎం వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఈ సాయం అందించామని వారు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సుంకర పైడిరాజు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు సుంకర బంగారప్పడు, ఎంపీటీసీ సభ్యుడు కిలారి సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ అట్టాడ అప్పారావు, ఉప సర్పంచ్ గాడు పవన్, మాజీ ఉప సర్పంచ్ అల్లు అప్పలరాజు, వార్డు సభ్యులు లచ్చుబోతు ఈశ్వరరావు, మజ్జి నాగరాజు, కార్యకర్తలు ఈ ఆర్థిక సహాయం చేశారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

- 16వ బెటాలియన్ కమాండెంట్ మురళీకృష్ణ
- పోలీస్ బెటాలియన్‌లో ముగిసిన నైపుణ్య శిక్షణ



పీఎం పాలెం: ఏపీఎస్‌పీ పోలీస్ బెటాలియన్‌లో ఏఆర్‌సీ కోర్సులో భాగంగా ఈ నెల 6వ తేదీ నుంచి జరుగుతున్న శిక్షణ–నైపుణ్య ప్రదర్శన కార్యక్రమాలు శనివారం సాయంత్రంతో ముగిశాయి. ఈ సందర్భంగా 16వ బెటాలియన్ కమాండెంట్ కేవీ మురళీకృష్ణ మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థలో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా అప్‌డేట్ అవడానికి నిత్యం ప్రయత్నం చేయాలన్నారు. అందుబాటులో ఉన్న సాంకేతిక వనరులను ఉపయోగించుకోవడంలో నైపుణ్యం అలవరచుకోవాలని సూచించారు.

ప్రతిభ కనబరిచిన వారికి అభినందనలు

8వ బ్యాచ్ ఏఆర్‌జీ కోర్సు స్ట్రెంత్ విభాగంలో 100 సభ్యులకు గాను ఏ–సీఓవై 11 మంది, బీ–సీఓవై–ఒకరు, ఈ–సీఓవై లో 33 మంది, ఎఫ్–సీఓవైలో 27 మంది, జీ–సీఓవైలో 28 మంది నిలిచారన్నారు. ఫైరింగ్‌లో ప్రతిభ కనబరచిన వి.రవికుమార్ (హెచ్‌సీ) మొదటి స్థానం, బి.సురేష్ యాదవ్(పీసీ) రెండో స్థానం, జి.సురేష్ బాబు మూడో స్థానంలో నిలిచారు. ఏఆర్‌సీ కోర్సులో ప్రతిభ కనబరచిన వారిని ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో బెటాలియన్ అదనపు కమాండెంట్ సీహెచ్‌వీఎస్ పద్మనాభరాజు, అసిస్టెంట్ కమాండెంట్లు పి.దేవానందరావు, పి.సత్యం, వి.నారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.